


# నెలనెలా నవ్వుల పండగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

**జల్సారాయుడు** హైదరాబాదులో బాగా పేరున్న మనిషి. అమ్మా, నాన్నలు కోనసీమలో జమీందార్లు. వాళ్ళు పంపించే డబ్బుల్తో పేరుకు తగ్గ జీవితాన్ని గడుపుతున్నాడు. జల్సారాయుడు కొత్తగా ఆన్సరింగ్ మెషీన్ ఉన్న ఫోన్ కొన్నాడు. అందులో అతను పెట్టిన గ్రీటింగ్ మెసేజ్ ఇలా ఉంది..

"హై.. దిస్ ఈజ్ జల్సారాయుడు.. మీరు అప్పుల వాళ్ళయితే మీకు చెక్ పంపాను. అమ్మా, నాన్నా అయితే నాకు డబ్బు పంపండి, పైసా లేదు నా దగ్గర. మిత్రుడయితే నా దగ్గర తీసుకున్న డబ్బు వెంటనే తిరిగి ఇవ్వు. గర్ల్ ఫ్రెండ్ ఐతే ఎప్పుడు , ఎక్కడ కలుద్దామో చెప్పు, నా వద్ద బాగా డబ్బుంది..!"

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**సంగీతరావుగారి** వయొలిన్ కచేరీ జోరుగా సాగుతోంది. ప్రేక్షకుల్లోంచి ఒకతను స్టేజి మీదకు వచ్చి "ఏమిటా వాయించడం. ఇంత ఘోరంగా ఫిడేలు వాయించే వాణ్ణి నిన్నే చూశాను. వినీవినీ పిచ్చెక్కేలా వుంది. ఇంక చాలు ఆపుచెయ్యి" అని అరిచాడు.

అంతలో అతగాడి స్నేహితుడు పరిగెత్తుకుంటూ వచ్చి "మీరతని మాటలేం పట్టించుకోకండి రావుగారూ! అతనికి మాట్లాడ్డం సరిగా రాదు. అందరూ ఏదంటే అతనూ అదే అంటాడు అంతే" అన్నాడు ఆయాసపడుతూ.

"**మీ అబ్బాయి** ఇంతకుముందు చెవి స్పెషలిస్ట్ అవుతానన్నాడుగదా! మరి ఎంత వైద్యం నేర్చుకున్నాడేమిటి?"

"మరేం లేదు ఓసారి నేను మనిషికి చెవులు రెండే వుంటాయి. పళ్ళు మాత్రం 32 వుంటాయని చెప్పాను. ఆ పలాన వెళ్ళి దంతవైద్యం కోర్సులో చేరాడులే"

"వర్షం బాగా పడి రామూవాళ్ళుండే వీధంతా బురదయిపోయింది. కాలుపెడితే చాలు జారిపోతోంది. రాము స్కూలు కెళ్దామని బయల్దేరాడు. కానీ ఏం లాభ రెండడుగులు ముందుకేస్తే మూడడుగులు వెనక్కి జారిపోతున్నాడు. ఇక స్కూలు కెళ్ళటం ఎలా? "

"ఏముందీ? సింపుల్" ఇంటివైపు తిరిగి నడవటం ప్రారంభిస్తే సరి తేలిగ్గా స్కూలుకెళ్ళగలడు.

"సునీతా! ఈ ప్రపంచంలో ఎవరూ కూడా జవాబివ్వలేని ప్రశ్నేమయినా వుంటుందంటావా"

"ఎందుకులేదు? 'గాఢనిద్రలో వున్నావా?' అన్న ప్రశ్నకు ఎవరు మాత్రం జవాబివ్వగలరు"

"ప్రపంచ అద్భుతాల్లో చేర్చదగిన కొత్త అద్భుతం ఏమిటిరా?"

"నీ బోటివాడికి చదవడానికిచ్చిన పుస్తకం తిరిగిరావడం."

మంగతాయారు మంచి మాటకారి. ఓసారి ఒంట్లో బాగాలేక డాక్టరు దగ్గరికెళ్ళి అదే పనిగా రోగ లక్షణాలు వల్లించడం మొదలు పెట్టింది. సరేనని డాక్టరు 'ఏదీ మీ నాలుక చూపండి" అన్నాడు. తాయారు అలాగే చేసింది.

"చూడండి నేను మందు చెప్పే వరకూ ఆ నాలుకను అలాగే వుంచండి" అన్జెప్పి మరో పేషెంటును చూడ్డం మొదలెట్టాడు సీరియస్‌గా.

పరంధామయ్యగారి సర్వీసింకా బోల్డు రోజులుంది. అయిన ఏమిటో ఈ మధ్య మనసు రిటైరుమెంటు వేపు మళ్ళుతోంది. అందుకే ఓ రోజు వాళ్ళ బాస్ దగ్గరికెళ్ళి "నా చెవులీ మధ్య సరిగా పన్జెయ్యడం లేదండీ. విజిటర్స్ చెప్పేవేవీ సరిగా అర్ధంకావడంలేదు. రిటైరయిపోతే మంచిదనిపిస్తోంది" అన్నాడు.

"అహా! అలాగా. అంతమాత్రానికి రిటైరయి పోవడం ఎందుకయ్యా వెర్రిగాని. రేపట్నించి నీ సీటు ఫిర్యాదుల విభాగానికి మారుస్తాను. ఏ గొడవా వుండదు" అన్నాడు మేనేజరు తలపంకిస్తూ.

"మన కంపెనీ వస్తువులకు గిరాకీ పెరగడం కోసం నేను పది సంవత్సరాల గ్యారంటీ ఇవ్వాలనుకుంటున్నాను."

"బానే వుంది గానీ మన వస్తువులు మూడు సంవత్సరాలకు మించి మన్నవే!" అని నసిగాడు హెడ్‌క్లర్కు.

"నాకు తెలుసయ్యా! అందుకే రెండేళ్ళకంటే ఎక్కువ కాలం వుండని చవకరకం కాయితాల మీద గ్యారంటీ పత్రాల్ని రాసిస్తాను. సరేనా" అన్నాడు చిద్విలాసంగా సిగరెట్ పీలుస్తూ.

శ్రీనివాసరావుకి క్రికెట్ ఆడడం సరిగా రాకపోయినా చిన్నప్పట్నించీ రేడియోలో కామెంట్రీ వినడమమటే విపరీతమైన పిచ్చి. ఆయన భార్యామణికి ఆవకాయ పిచ్చి. అటకెక్కించిన ఆవకాయ జాడీని దింపడానికి టేబుల్ మీద ఓ రెండు కుర్చీ పీటలు వేసుకుని పైకెక్కుతూ "ఏమండోయ్! పొరబాట్న కాలుజారి కిందపడి నా కాళ్ళూ చేతులు విరిగితే కనీసం 'టీ బ్రేక్'లో నయినా ఆస్పత్రికి తీసుకెళ్ళండి" అని కేకలేసి మరీ చెప్పింది చెవి రేడియోలో దూర్చేసిన భర్తతో.

టీచర్: "మన కెక్కువ ఉపయోగకారి ఎవరు? సూర్యుడా? చంద్రుడా?"

రాము: "చంద్రుడేనండీ! ఎందుకంటే రాత్రిళ్ళు వెన్నెల్లో దీపం అవసరంలేకుండా వుంటుంది. సూర్యుడయితే పగటిపూట వెలుతురుంటుంటే అనవసరం కదా!"

"ఒరే రామూ! సిలోన్ ఎక్కడుందిరా?"

"25 మీటర్ల బాండ్ మీద సార్"

"ఏమయ్యా! నువ్వు జైలుకి రావడానికి కారణం?" ప్రశ్నించాడు జైలు సూపరింటెండెంట్.

"జలుబు సార్!" అన్నాడు ఖైదీ.

"వాట్! జలుబు చేసినందుకు నిన్ను అరెస్టు చేశారా?" ఆశ్చర్యపోయాడతను.

"నిజం సార్! నేను బస్సులో వెళ్తూ. ఒకడి జేబులో చేయి పెట్టానో లేదో తుమ్ము తోసుకొచ్చింది. వెంటనే నన్ను అరెస్ట్ చేయించింది" దిగాలుగా అన్నాడు ఖైదీ.

ఎంతకీ ఇంక్రిమెంటు దొరకని పరశురాం విసుగెత్తి ఆఫీసర్‌తో "సార్! పోయినసారి మీరు జీతం పెంచిన సందర్భంగా సాయంత్రం మన కాంటిన్లో పదవ వార్షికోత్సవం జరుపుకుంటున్నాను. మీరు తప్పక టీకి రావాలి" అని ఆహ్వానించాడు.

బ్లడ్ బ్యాంక్ వరండాలో తారట్లాడుతున్న రెండు దోమలు ఎదురయ్యాయి రెండు దోమలు ఎదురయ్యాయి. "చూశావా! ఒక్కొక్కళ్ళ రక్తాన్నే సీసాల్లో ఎక్కించేస్తుంటే ఎలా నోరు ముసుకు కూర్చున్నారో. మనం ఓ రెండు పోట్లు పొడిస్తే చాలు రకరకాల మందులు తెచ్చి చంపేదాకా నిద్రపోరు కదా!"

COMMENTS